జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
కామారెడ్డి
మంగళవారం 14 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04



## వానర మూకతో...బెంబేలు..?










- సంక్రాంతి పండగకి పిండివంటలు జోరు..!
- కల్తీ తో జంకుతున్న జనాలు..!
- తనిఖీ అధికారులు ఉన్నట్లు లేనట్టా...?
- ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్న పట్టించుకోని యంత్రాంగం..?
- బ్రాండ్ల పేరుతో నూనెల విక్రయాలు అక్రమార్కులను పట్టుకునేదెలా..?

2లో..

# కల్తి నూనేలపై తనిఖీలు శూన్యం



రామారెడ్డి జనవరి 12 (ప్రజా జ్యోతి) నిత్య జీవితంలో వంటనూనె ఒక అలవాటుగా మారిపోయింది. ఈ యొక్క నూనె ద్రవపదార్థం లేనిదే ఏ యొక్క పదార్థం కూడా తయారు చేయని వైనం, రుచికి, వేపూడికి, పచ్చర్లకి, చిన్నపిల్లలు ఇష్టపడే కిరాణా షాపులలో దొరికే పిండి పదార్థాలను సైతం వదలని ఈ కల్తీ నూనెలు, ముఖ్యంగా ప్రజలందరూ ఆధారంగా ఆనందంగా జరుపుకునే ఈ ఏకాదశి పండగ రోజు పిండి వంటలు చేసుకోవడం పరిపాటి. ఇలాంటి సందర్భాన్ని కల్తీ మాఫియా ఒక ముఠా లా తయారై, బ్రాండ్ల పేర్లతో ఉన్న నూనెలను కూడా సైతం వదలడం లేదు...? ఇటీవలే ఈ విషయం కామారెడ్డి జిల్లాలో కల్తీ ఆయిల్ తయారీ గుర్తు రక్తయిన విషయం తెలిసిన విషయమే, అదేవిధంగా ఆయిల్ మాఫియా మనిషి ప్రభావం పై ఆరోగ్య క్షిణతపై ప్రభావం చూపుతుందని పదేపదే

## ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా... సారు

- విద్యుత్ పోలు క్రాక్ రావడంతో
- భయాందోళనలో కాలనీవాసులు
- విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని కాలనీవాసుల ఆవేదన

వివరాలు 3లో..



### డూ.. డూ.. బసవన్న..

## రైతుల నేస్తం నీవన్నా..!

-అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు
-గంగిరెద్దులు ఊళ్లోకి అడుగు పెడితే ఊరికి సంక్రాంతి కళ సంపూర్ణంగా వచ్చినట్లే. విశేషం
-ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

వివరాలు 4లో..



# కల్తీ నూనెల పై తనిఖీలు శూన్యం..?

**సంక్రాంతి పండగక**

**పిండివంటలు జోరు..!**

**కల్తీ తో జంకుతున్న జనాలు..!**

**తనిఖీ అధికారులు ఉన్నట్ల లేనట్టా...?**

**ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్న పట్టించుకోని యంత్రాంగం..?**

**బ్రాండ్ల పేరుతో నూనెల విక్రయాలు**

**అక్రమార్కులను పట్టుకునేదెలా..?**





**రామారెడ్డి జనవరి 12 (ప్రజా జ్యోతి)**
నిత్య జీవితంలో వంటనూనె ఒక అలవాటుగా మారిపోయింది. ఈ యొక్క నూనె ద్రవపదార్థం లేనిదే ఏ యొక్క పదార్థం కూడా తయారు చేయని వైనం, రుచికి, వేపూడికి, పచ్చర్లకి, చిన్నపిల్లలు ఇష్టపడే కిరాణా షాపులలో దొరికే పిండి పదార్థాలను సైతం వదలని ఈ కల్తీ నూనెలు, ముఖ్యంగా ప్రజలందరూ ఆధారంగా ఆనందంగా జరుపుకునే ఈ ఏకాదశి పండగ రోజు పిండి వంటలు చేసుకోవడం పరిపాటి. ఇలాంటి సందర్భాన్ని కల్తీ మాఫియా ఒక ముఠా లా తయారై, బ్రాండ్ల పేర్లతో ఉన్న నూనెలను కూడా సైతం వదలడం లేదు...? ఇటీవలే ఈ విషయం కామారెడ్డి జిల్లాలో కల్తీ ఆయిల్ తయారీ గుర్తు రక్టయిన విషయం తెలిసిన విషయమే, అదేవిధంగా ఆయిల్ మాఫియా మనిషి ప్రభావం పై ఆరోగ్య క్షిణతపై ప్రభావం చూపుతుందని పదేపదే డాక్టర్లు చెప్పడం విశేషం. అయినా ఈ యొక్క కల్తీపై అధికారులు కన్నెత్తి కూడా చూడని వైనం. అదేవిధంగా రాష్ట్రంలో ప్రజల ఆహారపుటలవాట్లు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ బారిన పడి, ఉపశమనం పొందిన వారిలో చాలామందికి రుచి సరిగా తెలియడం లేదు. దాంతో నూనెలను అధికంగా వాడే వంటకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వేయించిన పదార్థాల కోసం హెూటళ్లను ఆశ్రయించే వారి సంఖ్య భారీగా పెరిగింది. ఇదే అదనుగా కొన్ని చోట్ల వంట నూనెల్లో కల్తీ జరుగుతోంది. ఈ పరిణామం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో గత ఏడాది సేకరించిన నూనెల నమూనాల ఫలితాలను పరిశీలించగా

**విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి....!**

విదేశాల నుంచి వచ్చే నూనెను మన రాష్ట్రంలోని రీప్యాకింగ్ సంస్థలు ప్యాకెట్లు, డబ్బాల రూపంలో మార్చి, మార్కెటింగ్ చేస్తున్నాయి. ఇలాంటి పరిశ్రమలు ఎక్కువగా నరసరావు పేట, కడప, కర్నూలు, కాకినాడ, అనంతపురంతో పాటు మరికొన్ని చోట్ల కేంద్రీకృతమయ్యాయి. వినియోగదారులతో పాటు చిరువ్యాపారులకు అక్కడినుండి జిల్లా కేంద్రానికి విక్రయిస్తూఅట్టు సమాచారం? కొన్ని నూనెల్లో కల్తీ అధికంగా జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని రీప్యాకింగ్, లోకల్ బ్రాండ్ల పరిశ్రమల నుంచి 155 నమూనాలను సేకరించారు.

**వీటిలో 10% నూనెలో నాణ్యత లేదని రిపోర్టులు..?**

వస్తున్నాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ జగదీశ్వరి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం సుమారు గత సంవత్సరంతో పోలిస్తే 680 నమూనాలను పరీక్షిస్తే 66 కేసుల్లో నాణ్యత లేదని తేలింది. వేరుసెనగ, కొబ్బరి, పొద్దుతిరుగుడు.

సాధారణంగా రాష్ట్రంలో వేరుసెనగ, కొబ్బరినూనె, పొద్దుతిరుగుడు నూనెలను అధికంగా వాడుతున్నారు. వీటి ధరలూ ఎక్కువగా ఉంటాయి. ఈ మూడు రకాల నూనెల్లోనే కల్తీ ఎక్కువగా జరుగుతోంది. ధర తక్కువగా ఉండే పామోలిన్ నూనెను కలుపుతున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారి చెప్పకనే చెబుతున్నారు.? అనడంలో అతిశయోక్తి లేదు? వేరుశెనగ నూనెలో పామోలిన్, సూపర్‌వోలిన్ (పామోలిన్‌ను రిఫైన్డ్ చేస్తే వచ్చేది), రిఫైన్డ్ కాటన్ సీడ్ ఆయిల్ (పత్తి విత్తనాల నుంచి తయారు చేసేది)ను కలిపేస్తున్నారు.

పొద్దుతిరుగుడు నూనెలోనూ పామోలిన్, రిఫైన్డ్‌కాటన్ సీడ్ ఆయిల్ మిశ్రమం చేస్తున్నారు.

**కొబ్బరి నూనెలోనూ పామోలిన్ కలుపుతున్నారు...!**

రాష్ట్రంలో చాలాచోట్ల హెూటళ్లు, టిఫెన్ సెంటర్లు, బజ్జీల కొట్లు, నూడుల్స్, గోబీ సెంటర్లు, చికెన్ బిర్యానీ విక్రయ కేంద్రాల్లో ఇలాంటి నూనెల వాడకం ఎక్కువగా ఉంది. ఒకసారి వాడిన నూనె మరోసారి వాడకూడదు. కానీ... చిరు వ్యాపారుల్లో కొందరు ఆర్థిక పరిస్థితులు, స్వలాభం కోసం పదేపదే ఆయిల్‌ను వేడి చేస్తూ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. ఈ చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నాయి.

**మన వంటకాల్లో ఎక్కువగా ఉపయోగించేది...?**

నూనె కొన్ని రోజులుగా వంట నూనె ధరలు విపరీతంగా పెరిగిపోగా, ఇప్పుడు ధరలు దిగి వచ్చాయి. లీటర్ వంటనూనె ప్యాకెట్ దాదాపు రూ. 120 నుంచి రూ. 150లోపే ఉంది. ధర ఎంత ఉన్నా కొనడం మాత్రం తప్పనిసరి. ఎందుకంటే నూనె లేనిదే వంటలు చేయలేము. ఒక వైపు ధరలు మండిపోతుంటే. మరో వైపు కల్తీ నూనెలు మార్కెట్లోకి వచ్చి చేరుతున్నాయి. నకిలీ వంట నూనెలు అమ్ముతూ ప్రాణాలతో చెలగాటమా

డుతున్నారు. మోసగాళ్లు. అవసరాలను ఆసరా చేసుకుని కొందరు మోసగాళ్లు కల్తీ నూనెలు తయారు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం ఆహార పదార్థాల్లో కల్తీ అనేది ప్రధాన సమస్యగా మారింది. కల్తీకి ఎంత చెక్ పెట్టినా ఏదో విధంగా మార్కెట్లోకి వస్తూనే ఉన్నాయి.

**ఆహార కల్తీ మనకు తెలియకుండానే..?**

పలు రోగాలు దరి చేరుతున్నాయి. ఇలాంటి కల్తీ నూనె వల్ల ఎన్నో రోగాలు చుట్టుముట్టి ఆస్పత్రుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. అయితే నూనె కల్తీ ఉందా..? లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం. మన ఇంట్లోనే చిన్నపాటి ట్రిక్ వల్ల వంటల్లో నూనె కల్తీదా..? మంచిదా..? అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రధానంగా వంటనూనెలో ట్రై ఆర్థో క్రెసిల్ ఫాస్ఫేట్ అనే రసాయనాన్ని ఉపయోగించి కల్తీ చేస్తారని ఫుడ్ సెఫ్టీ అండ్ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా

(ఎఫ్ఎస్ఎస్ఐ) చెబుతోంది. ఇది ప్రధానంగా ఫాస్పరస్‌ను కలిగిన పెస్టిసైడ్.

**ఇది వాడడం వల్ల నాడీవ్యవస్థపై తీవ్ర ప్రభావం..?**

ఇలాంటి నూనెలు వాడినచో పక్షవాతం తదితర రోగాలకు దారితీస్తుందని అంటున్నారు.

**కల్తీని గుర్తించడం ఎలా..?**

మీరు వాడే వంట నూనెలో ట్రై–ఆర్థో–క్రెసిల్–ఫాస్ఫేట్ ఉంది అని తేలినట్లయితే అది కల్తీ అని అర్థం. నూనెలో అది ఉందో లేదో తెలుసుకోవాలంటే, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కూడా సాధ్యం కావడం లేదు అని చెప్పవచ్చు.? స్వచ్ఛమైన ఆయిల్ వేడి చేసిన చో అదే నూనె రంగు మారి ఎరుపు రంగు మారితే అది కల్తీ అయినట్లు అర్థం చేసుకోవచ్చు. దీనిని బట్టి చెక్ చేసుకుంటే మీరు వాడే నూనె కల్తీదా..? ఒరిజినలా..? అనేది సులభంగా గుర్తించవచ్చు.

చిరు వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నాం..?

కమిషనర్,రాష్ట్ర ఆహార భద్రత, కుటుంబ సంక్షేమ శాఖల కమిషనర్ కల్తీ నూనె నిరోధానికి ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడ కుండా ఉండేందుకు చిరు వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రత్యేక చర్యలూ తీసుకుంటున్నాం. అందులో భాగంగానే రాష్ట్రంలో ఇటీవల 155 నమూనాలను రీప్యాకింగ్, లోకల్ బ్రాండ్ల పరిశ్రమల నుంచి సేకరించాం. నివేదికలు రావాల్సి ఉంది. ప్రజలు కూడా ఆహార పదార్థాల నాణ్యతపై తయారీదారుల వద్ద ఆరా తీస్తుంటే వారిలో మార్పు వస్తుంది. అని అనడం మట్టికేనా ఈ కల్తీ మాఫియా పై చర్యలు తీసుకోవాల్సిందే అని ప్రజలు కోరుతున్నారు.

# శబరికి పయనమైన అయ్యప్ప స్వాములు



**నాగిరెడ్డి పేట్,జనవరి13(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు నలభై ఒక్కరోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న 18 మంది అయ్యప్ప స్వాములు మణికంఠుని దర్శనం కోసం శబరి యాత్రకు బయలుదేరారు. సోమవారం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో గురుస్వామి సంఘాగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. ఇరుముడిని తలపై పెట్టి యాత్రను ప్రారంభించారు. ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు స్వామి శరణాలు చేస్తూ... ముందుకుసాగారు. ఈ సందర్భంగా రామాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్పస్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు.



అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**




**రామారెడ్డి జనవరి 13 (ప్రజా జ్యోతి)** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తం అవసరమని తెలియజేయగానే వెంటనే స్పందించి తన జన్మదినం సందర్భంగా ఐవిఎఫ్ సభ్యులు కాపర్తి నాగరాజు తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో సోమవారం రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.
తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్రంలో 20,000 మంది పైగా ఉన్నారని ప్రతి చిన్నారికి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారుల కోసం రక్త దానం చేయడానికి ముందుకు వచ్చిన కాపర్తి నాగరాజుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల తలసేమియా వ్యాధి చిన్నారి ప్రాణాలను 20 రోజులపాటు కాపాడవచ్చున్నారు

# ప్రమాదం జరిగితేగాని పట్టించుకోరా... సారు

- విద్యుత్ పోలు క్రాక్ రావడంతో
- భయాందోళనలో కాలనీవాసులు
- విద్యుత్ అధికారులకు విన్నవించిన

పట్టించుకోవడం లేదని కాలనీవాసుల ఆవేదన



**తాడ్వాయి, జనవరి 13 (ప్రజా జ్యోతి)**తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో బీసీ కాలనీలో జిపి 151,%ఎఎ% 2 విద్యుత్ గల పోలు గత కొంతకాలంగా అడుగుభాగంలో క్రాక్ రావడం జరిగింది. ఇట్టి విషయమై విద్యుత్ అధికారులకు పలుమార్లు సమస్యను విన్నవించిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు తెలిపారు. ఏ క్షణంలోనైనా విద్యుత్తు ఫోలు విరిగి పడే అవకాశం ఉందని, విరిగిపడితే దగ్గర్లో ఉన్న ఇండ్లపై ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఇట్టి విషయమై లైన్మెన్ గాని ఏ ఎల్ ఎం కు గానీ విద్యుత్ అధికారులకు సమస్యను విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ప్రమాదం జరిగితే గాని, సమస్యను పరిష్కారం చేయరా.. అని విద్యుత్ అధికారులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా పై విద్యుత్ అధికారులు చర్య తీసుకొని పోల్ ప్లేస్ లో మరొక పోలును వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# వానర మూకతో...బెంబేలు..?

- గ్రామాల్లో వేల సంఖ్యలో కోతులు
- ఇళ్లపై పెంకులను తొలగిస్తున్నవైనం
- పంట పొలాల సైతం నష్టం
- ప్రదనరహరిపై వాహనదారులకు ఏకంగా దాడులు
- ఇప్పటికే కోతుల దాడులతో వందల సంఖ్యలో ప్రమాదం
- అధికారులు పట్టించుకోవలని కోరుతున్న ప్రజలు



**రామారెడ్డి జనవరి 13 (ప్రజా జ్యోతి)**గ్రామాల్లో కోతుల సంచారం రోజురోజుకు పెరుగుతోంది. ఇళ్లపై ఉన్న పెంకులను,రేకులను నిత్యం విరగకొడుతూ ప్రజలకు నానా హంగామా చేస్తున్నాయి. అడవులలో కోతులకు సరైన ఆహారం,నీరు లభించకపోవడంతో అవి రోడ్డుమీద,గ్రామాల్లో గుంపులు,గుంపులుగా సంచరిస్తున్నాయి. ఏళ్ల కాలం నుంచి గ్రామాల్లో సమస్యలు ఉన్నా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఉన్న కోతులను తరిలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో కోతుల బీభత్సం రోజురోజుకు తలనొప్పిగా మారుతున్న వైనం. గ్రామాల్లో కోతులు వేల సంఖ్యలో సంచరిస్తున్నాయి. ప్రతి నిత్యం ఇళ్ల మధ్యలోనే కోతులుంటున్నాయి. గ్రామ శివారులో అటవీ సరైన ఆహారం,నీరు లేక పోవడంతో కోతులు గ్రామాల బాట పట్టాయి . చాలా ఎళ్ల కాలం నుంచి గ్రామాల్లో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. ఇంటి ముందు తినే వస్తువులను ఎండపెట్టిన వస్తువులను కోతులు వాటిని తినేస్తున్నాయి. ఇళ్లలోకి సైతం చొరబడి ఇంట్లోని వస్తువులను తింటున్నాయి. కోతులను వేళ్ళ గొట్టాలని ప్రయత్నించిన వ్యక్తులపై దాడులు చేసి గాయపరుస్తున్నా సందర్భాలు చాలా ఉన్నాయి. కిరణం షాపులై కూడా కోతులు దాడులు చేసి వస్తువులను తింటున్నాయి. గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న కూరగాయల పంటలపై కోతులు ప్రాతినిధ్యం ఎగబడి వాటిని తింటున్నాయి. దింతో రైతులు తీవ్ర నష్ట ం,పోతున్నారు. గ్రామాల్లో,ప్రదనరహరిపై వందల సంఖ్యలో గుంపులు, గుంపులుగా కోతులు సంచరిస్తున్నాయి. అటవీప్రాంతంలో రోడ్డుపక్కనే కోతులు నిలబడి ఉంది ఎవరు ఆహారం వేస్తారో అని ఎదురుచూస్తున్నాయి. రహదారి పక్కన నిలబడి ఉండడంతో వాహనాల కింద పడి కోతులు మృత్యువాత పడుతున్నా సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా గ్రామాల్లో సంచరిస్తున్నా వానరులను అటవీప్రాంతంలోకి తరలించే విధంగా అటవీశాఖ అధికారులు,పంచాయతీ అధికారులు,ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొవాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# లిఫ్ట్ ఇస్తానంటూ మహిళను నమ్మించి నగలు దోపిడీ

**నాగిరెడ్డిపేట్(నిజాంసాగర్) జనవరి13(ప్రజాజ్యోతి):**
లిఫ్ట్ ఇస్తానని చెప్పి మహిళను నమ్మించి నగలు దోపిడీ ఘటన నిజాంసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజాం సాగర్ మండలానికి చెందిన గైని లచ్చవ్వ, గైని విఠల్ లు పిట్లంలో పని నిమిత్తం ఈ నెల 12 న వెళ్లారు. సాయంత్రం పిట్లంనుంచి కాలినడకన సొంత గ్రామం మంగళూరు వస్తుండగా మహిళను, మరో వ్యక్తి బైక్ పై దింపుతానని ఎక్కించుకుని గుర్తు తెలియని వ్యక్తివారితో మాటలు కలిపి తన బైక్ పై వారి ఊరిలో దింపివేస్తానని నమ్మించాడు. అతడిని నమ్మి బైక్ ఎక్కిన వారికి మార్గం మధ్యలో మద్యం తాగించి వారు మత్తులో ఉండగా లచ్చవ్వ మెడలోని బంగారు గుండ్లు, చెవికి ఉన్న నాగుపడిగను లాక్కుని పరారీ అయ్యారు. బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.



# సీఎం రిలీఫ్ అండ్ చెక్ అందజేత



**రామారెడ్డి జనవరి 13 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల పరిధిలోని గోకుల్ తండా గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కేతావత్ గోవింద్ నాయక్ కు 60 వేల రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది. అదేవిధంగా గోకుల్ తండా జిపి 2 మెగావత్ సీత 36వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. కేతావత్ అర్చన కు 11,000/- రూపాయలు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులైన ప్రతి ఒక్కరికి మండల కాంగ్రెస్ నాయకులు ఇంటి వద్దకు వచ్చి చెక్కులు అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి లక్ష్మా గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిలింగేశ్వర ఆలయంను దర్శించుకున్న ఎఫ్సిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్



**నాగిరెడ్డిపేట్,జనవరి13(ప్రజాజ్యోతి):** మండలంలోని తాండూరు గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర దేవాలయాన్ని సోమవారం రాష్ట్ర ఎఫ్సిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ లక్ష్మి, నాంపల్లి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నవీన్ కుమార్ దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి మహిమాన్విత క్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మదత్తు,ఆలయ పూజారి మల్లికార్జున అప్ప, యువ న్యాయవాది రవి గౌడ్, కమిటీ సభ్యులు దుర్గం సాయిలు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## - ఆర్బీఐ క్యాలెండర్ ఆవిష్కరణ





**రామారెడ్డి జనవరి 13 (ప్రజా జ్యోతి)**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం బాన్సువాడ స్వచ్ఛంద సేవా సంస్థ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి )ఆధ్వర్యంలో ఆర్ బి ఐ క్యాలెండరు ను బాన్సువాడ ఎస్సై తాజోద్దీన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బ్యాంకులో అందించే సేవల గురించి సైబర్ నేరాలపై అవగాహన సదస్సు, ఏటీఎం వాడడం వల్ల ఉపయోగాలు, డిజిటల్ పేమెంట్స్, భీమా పథకాలు పి ఎం ఎస్ బి వై, పి ఎం జె జె బి వై పై అవగాహన, సుకన్య సమృద్ధి యోజన పథకాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై తాజోద్దీన్, కౌన్సిలర్స్ బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్, ఐకెపి సీఏ భాస్కర్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డూ.. డూ.. బసవన్న..

# రైతుల నేస్తం నీవన్నా..!

-అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు

-గంగిరెద్దులు ఊళ్లోకి అడుగు పెడితే ఊరికి సంక్రాంతి కళ సంపూర్ణంగా వచ్చినట్లే. విశేషం

-ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం



**నాగిరెడ్డి పేట్,జనవరి 13(ప్రజాజ్యోతి):**గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దులాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి. గంగిరెద్దుల సందడి.. డూ..డూ బసవన్నల విన్యాసాలతో గ్రామాలు సందడిగా మారుతున్నాయి. నేడు సరదా సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్లు కనుమరుగవుతున్నారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం.. ప్రస్తుతం అరుదుగా దర్శనమిస్తుస్తోంది. సంక్రాంతి పండుగ రోజు ఇంటిటికి తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తారు. తమ ఇంటికి వచ్చిన గంగిరెద్దులను నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటివాళ్ళు హారతి పట్టి భావిస్తారు. డూ.. డూ డూ బసవన్నా ఇటురారా బసవన్నా/ఉరుకుతూ రారన్న రారన్న బసవన్నా/అమ్మవారికి దండం బెట్టు అయ్యగారికి దండం బెట్టు/రారా బసవన్నా... రారా బసవన్నా....'గంగిరెద్దులు ఊళ్లోకి అడుగు పెడితే ఊరికి సంక్రాంతి కళ సంపూర్ణంగా వచ్చినట్లే. విశేషం ఏమిటంటే... గంగిరెద్దుల ముందు పెద్దలు చిన్న పిల్లలై పోతారు. 'దీవించు బసవన్నా' అంటూ పిల్లలు పెద్దలై భక్తిపారవశ్యంతో మొక్కుతారు. కాలం ముందుకు వెళుతున్న కొద్దీ ఎన్నో కళలు వెనక్కి పోతూ చరిత్రలో కలిసిపోయాయి. అయితే గంగిరెద్దుల ఆట అలా కాదు. కాలంతో పాటు నిలుస్తోంది. 'ఇది మన కాలం ఆట' అనిపిస్తోంది... రైతన్నలకు ప్రీతిపాత్రమైన సంక్రాంతి పండుగ రోజున తమ బిడ్డలకు ఎలాంటి లోటు లేకుండా... పాడిని అందించే "గోమాత"ను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. వ్యవసాయ పనులలో రైతన్నకు చేదోడు వాదోడుగా ఉంటూ చివరకు ధాన్యపు రాశులను ఇంటికి చేర్చేంత వరకు తోడ్పడే బసవన్నకు పూజలు జరిపి పసుపుల పండుగ చేస్తారు. బోగీకి మరునాడు వచ్చే సంక్రాంతికి పండుగ రోజున రైతులు ఉదయాన్నే లేచి పశువుల కొట్టాలను శుభ్రం చేసి పశువులను చక్కగా అలంకరించి పొంగళ్ళు వండుతారు. పొంగలిని దేవతలకు నైవేద్యంగా పెట్టిన తర్వాత... తమ పొంట పొలాలకు వెళ్లి ఆ పొంగలి మెతుకులను చల్లుతారు. దీనినే పొలి చల్లటం అని కూడా అంటారు. ఇలా చేయడం వల్ల పంటలు బాగా పండి చేతికొస్తాయన్నది రైతన్నల విశ్వాసం. ఈ పొలి పొంగలిని పొలంలో చల్లేటప్పుడు పసుపు, కుంకుమలతో కలిపి చల్లుతారు. ఈ రోజున పెద్దలు, పిల్లలు పోటీ పడుతూ... వారి వారికి అనుకూలమైన సైజులలో గాలిపటాలను కట్టి... ఆకాశంలో ఎగురవేస్తారు. మరికొందరు.. పార్వతీపరమేశ్వరుల బొమ్మలను చిత్రీకరించి గాలిపటంగా ఆకాశంలోకి ఎగురవేస్తారు. ఇరుగు-పొరుగు గ్రామ వాసులంతా ఒక్కచోట చేరి మేళతాళాలతో అత్యంత వైభవంగా "ప్రభలతీర్థం" (గాలిపటాలను ఎగురవేయడం) నిర్వహిస్తారు. గ్రామసీమలో రైతన్నలంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగల్లో సంక్రాంతి పండుగ కూడా ఒకటి.

కొన్ని ప్రాంతాలలో కోడి పందేలు వనభోజనాలను కూడా సంక్రాంతి రోజే నిర్వహిస్తుంటారు. అంతే కాదు సంక్రాంతి తర్వాత వచ్చే కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ రోజున మాంసాహారం తినడం ఆంధ్రరాష్ట్రాన ఆనవాయితీగా వస్తోంది. మాంసాహారులు కాని వారు, కనుమ పండుగ రోజున గారెలను (మినుములో మాంసకృతులు హెచ్చుగా ఉంటాయి) కనుక దానిని శాకాహార మాంసంగా పరిగణించి కాబోలు సంతృప్తి పడతారు. అలాగే కనుమ రోజున ప్రయాణాలు చెయ్యకపోవడం కూడా అనాదిగా వస్తున్న సాంప్రదాయం.... తెలంగాణలో సైతం ఈ యొక్క పండగ విశిష్టత ఘనంగా ఉన్నప్పటికీ పెద్దలు పూర్వకాలం నుండి కీడు గా భావిస్తూ కొత్త బట్టలకు, రకరకాల ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా కొనుక్కోవడంలో జంకు తుంటారు. అదే ఆంధ్ర ప్రాంత ప్రజలు ఈ యొక్క పండగను అతి ప్రీతిగా పిండి వంటలతో అంగరంగ వైభవంగా ముచ్చటగా వారం రోజులుగా పండగను జరుపుకుంటూ వారి వారి కుటుంబ బంధువుల సమేతంగా ఆనందోత్సాహాలతో, కొత్తగా పెళ్లయిన కూతురు అల్లుళ్లకు నానారకాల స్వీట్లతో పిండివంటలతో కొత్త బట్టలతో పండగను ఆనందంగా జరుపుకుంటారు. మరికొందరు గ్రామాలలో కోడిపందాలు, పేకాట లాంటి పాటలు సరదాగా పోటాపోటీగా బెట్టింగుల తో ఆడుతూ పాడుతూ సంక్రాంతి పండగను ఎంజాయ్ చేస్తుంటారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత





**రామారెడ్డి జనవరి 13 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు నేరుగా వాళ్ల ఇంటి వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి చెట్లను అందజేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ కార్యకర్తలు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరాల కాలంలో చేపట్టినటువంటి ఆరు గ్యారంటీలతో పాటు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎల్ఓసీలు అత్యధికంగా మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, గ్రామ జనరల్ సెక్రెటరీ జెసిబి శేఖర్, అమ్ముల పశుపతి, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, సిహెచ్ కిషన్, సీనియర్ నాయకుడు బండి ప్రవీణ్, గంగా రాజం గౌడ్, రంగు రవీందర్ గౌడ్,